శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక.

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy.)

సంపుటము ౨౮. { విక్రమ
ఆశ్వయుజ - కార్తికములు. } సంచిక ౪.



కాకినాడ:

పరిషత్కార్యాలయమునఁ బ్రకటింపఁబడినది.

చందా, పోష్టువ్యయములతో సంవత్సరమునకు రు 3-౦-౦.

1940 అక్టోబరు-నవంబరు.

విషయసూచిక.

1. స్వవిషయము ౧౫౩
2. కీ. శే. కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రిగారు ... ౧౫౪-౧౫౫
3. విచారవీచికాః ౧౫౬-౧౫౭
   సాహిత్యవిశారద కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రిగారు.
4. బ్రహ్మనిర్యాణాక్రందనమ్ ౧౫౮
   వైద్యరాజ దంటు సుబ్బావధానికవిరాజుగారు.
5. కీ. శే. కూచి నరసింహముపంతులుగారు ... ౧౫౯-౧౬౦
6. శ్రీ కూచి నరసింహరాయనిర్యాణస్మృతి ... ౧౬౧-౧౬౨
   దాసరి లక్ష్మణస్వామిగారు.
7. మిత్రస్మృతి ౧౬౨
   కావ్యకలానిధి పిశుపాటి చిదంబరశాస్త్రిగారు.
8. కాశీఖండము-సూరిగారి పాఠపుసొగసులు ... ౧౬౩-౧౬౮
   వ్యాకరణవిద్యాప్రవీణ- చిలుకూరి పాపయ్యశాస్త్రిగారు.
9. పరిషత్పుస్తకభాండాగారము-మూడవభాగము 25-48
10. సీతారామచరిత్రము 97-112
    మంత్రిప్రగడ సూర్యప్రకాశకవి.
11. ఈశానసంహిత 1-28

శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక.

రెండునెలల కొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy.)

సంపుటము ౨౯. { విక్రమ ఆశ్వయుజ కార్తికములు. } సంచిక ౪.

స్వవిషయము.

శ్రీనాథ విరచితమగు శివరాత్రిమాహాత్మ్య మిదివఱలో రెండు మాఱులు పరిషత్తుచే ముద్రింపఁబడినది. కాని మూలగ్రంథమగు ఈశాన సంహితాభాగము లభింపమిం జేసి యాంధ్రగ్రంథమున శ్రీనాథుని మార్పులను, ఆంధ్రీకరణవిశేషములను వివరించుటకు వీలు కలుగలేదు. బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారి వలన నాభాగము మాకు లభించుటచే నీసంచికలోఁ బ్రకటింపఁబడినది. సంస్కృతాంధ్ర గ్రంథములఁ బాఠములు సవిమర్శముగఁ బరికించినచో శ్రీనాథుని యాంధ్రీకరణ విశేషములు మనకు విశదములు కాఁగలవు. రాఁబోవుసంచికనుండి బాలసరస్వతీయమునకు మూలమగు సంస్కృతగ్రంథము ముద్రింపఁబడుచున్నది. బాలసరస్వతియే సంస్కృతవ్యాఖ్యానము రచించి దాని కాంధ్రవివరణమును జేర్చియుండునని తోఁచుచున్నది. ఆంధ్రగ్రంథమిదివఱలో మాచేఁ బ్రకటింపఁబడినది. వావిళ్లవారును బ్రకటించియున్నారు. సంస్కృతవ్యాఖ్యానమునకు మాతృక లెవరియొద్దనైన నున్నచో దయతోఁ బంపఁ గోరుచున్నాము.

కీ॥ శే॥ విమర్శకాగ్రేసర

కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రిగారు.

సనాతనధర్మరక్షణ దీక్షితులును, బాల్యమాదిగ నాంధ్రసారస్వతోపాసకులును, 'విమర్శకాగ్రేసర' బిరుదాంకితులునగు బ్ర. శ్రీ. కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రిగారు 29-10-40 తేదిని కీర్తిశేషులయిరని తెలుపుటకుఁ బరమ చింతయు వంత నందుచున్నది.

శ్రీ శాస్త్రిగారాంగ్లగీర్వాణాంధ్రభాషలయందలి పాండిత్యమును దమ యసాధారణమేధావిశేషమును గణించి, రాజకీయోద్యోగమున నుండి తమ కార్యములను యథావిధిగఁ జక్కఁబెట్టుకొనుటయేగాక తీఱిక చేకూరినపుడెల్ల సనాతనమతసారస్వతచర్చలఁ బాల్గొనుచుండెడివారు. మతవిషయమునఁగాని, సారస్వతవిషయమునఁగాని శ్రీశాస్త్రిగారు కలము నెత్తినచోఁ బ్రతిపక్షులు తమ వాదము నుపసంహరించుకొనవలసినదియే.

సారస్వతరంగమున వీరలు చేసిన విమర్శనములు వ్యాసరూపమునఁ బరిషత్పత్త్రిక మున్నగు పత్త్రికల నలంకరించియున్నవి. అందలి విషయములు నిత్యనూతనములు, ప్రతిపక్షదుర్భేద్యములును. శ్రీ శాస్త్రిగారు సనాతనమతరక్షణమునకై భక్తసమాజము, ఆర్యమతబోధిని యను సభల స్థాపించిరి. రెండవదాని కనుబంధముగ 'నార్యమతబోధిని' అను మాస పత్త్రికనుగూడ స్థాపించిరి. వీరలు విగ్రహారాధనము, హిందూమతధర్మములు, త్రిమతములు, అవతారములు మొదలగు వ్యాసముల నెన్నిటినో వ్రాసి ప్రచురించిరి.

సాహిత్యప్రపంచమున వీరు రాజశేఖరచరిత్రవిమర్శనము, భాస్కరోదంతము, కురుపాండవదాయభాగనిర్ణయము, నన్నయభట్టారకచరిత్రము, మనుచరిత్ర విమర్శనము మొదలగువాని నెన్నింటినో ప్రకటించియున్నారు. అట్టివిమర్శనములందుఁ బ్రతిపక్షులను నిర్దాక్షిణ్యముగ విమర్శించుటయే వీరిపద్ధతి. "అల్పదోషమైనా కావ్యమందు సహించక విమ

ర్శ చేసేటప్పుడు యమునికన్న ఎక్కువ నిర్ఘృణుడని పేరుపొందిన పండితు"లని కీ. శే. గిడుగు రామమూర్తి పంతులుగారు వీరిని ప్రశంసించుటయే వీరివిమర్శనతత్త్వమును, తీక్ష్ణతను వ్యక్తీకరించుచున్నవి.

శాస్త్రిగారు కేవలము విమర్శకవ్యాసములను మాత్రమే రచించుటతోఁ దృప్తినొందక స్వతంత్రరచనములఁగూడఁ గావించియున్నారు కొన్నిగ్రంథములింకను ముద్రణము నొందవలసియున్నవి. మంగతాయి, సైంధవవధ మున్నగునాటకములను, జనార్దనశతకము, కోకిలగీతము, గోమహిషసంవాదము, విబుధలోకసందర్శనము మొదలగు ఖండకావ్యములను, కొన్నిహాస్యగ్రంథములను రచించిరి.

వీరలు చిన్నతనమునందే తమకుఁగల నాట్యకళాభిరుచిచే 'ఆర్య బృందానందసంధాయిని' అను నాటకసభను నెలకొల్పి, యందు నాటకములఁ బ్రదర్శింపఁజేయుచుండినట్లు తెలియుచున్నది. వీరిమతవిషయికవ్యాసములు మాత్రమే 'ఉపన్యాసపయోనిధి' అనుపేరఁ బ్రథమ సంపుటముగఁ బ్రకటింపఁబడినవి. కవిత్వ విషయికములగు వ్యాసములు—శ్లేషకవిత్వము, అలంకారవిషయములు, మొదలగునవిపరిషత్పత్త్రికయందుఁ బ్రచురింపఁబడినవి. వీరల వ్యాసములను గ్రంథములను నొకచో సమకూర్చి సంపుటములుగఁ బ్రకటించినచో నాంధ్రవాఙ్మయ ప్రపంచమున కెక్కుడగు నుపకారమొనర్చినవా రగుదురు. సర్వతోముఖమయిన పాండిత్యము నార్జించి పెక్కువిషయములఁగూర్చి యమూల్యములగు వ్యాసములను విమర్శనములను నాంధ్రలోకమున కొసఁగి, తమ జీవితమును సారస్వతసేవకై వినియోగించి, మిగిలిన సారస్వతోపాసకులకుఁ బథప్రదర్శకులైన మహనీయులలో శ్రీ శాస్త్రిగారొక్కరు.

శ్రీ శాస్త్రిగారు తమ భౌతికజీవితమును విడనాడినను వారికీర్తి చిరస్థాయిగ నాంధ్రలోకమున జీవింపఁగలదు. వీరియాత్మకు సర్వేశ్వరుఁడు శాంతినొసఁగుఁగాక.

విచారవీచికాః.

కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రిగారు.

శ్లో. శయ్యాగూఢ స్స్వమతవిభవం ప్రాహ గాంగేయవద్యః
యశ్చావాదీ చ్ఛలసరహితః స్వీయసాహిత్యసారం
వ్యాధేః పీడా మపరిగణయన్ లేఖయామాస వ్యాసాన్
ఆపంచాబ్దం సదయహృదయం తం కథం విస్మరామః. 1

శ్లో. అర్థంధర్మం నిజవసుసమం పాలయామాస యోఽసౌ
గచ్ఛం స్తిష్ఠ న్నిజహృది సదా చింతయ న్నార్యకీర్తిం
వాక్యం పూతం నిగమగదితం యస్య వాదే ప్రమాణం
యద్వై ద్వైదుష్యం విబుధవినుతం సర్వతంత్రస్వతంత్రం. 2

శ్లో. లబ్ధ్వాఖ్యాతిం భువి నిరుపమాం స్వీయధర్మప్రచారే
కృత్వా శాంతాన్ నిజమతరిపూన్ హేతువాదై రమోఘైః
భూత్వా వంశే నిగమనిలయే కాశిభట్టాభిధానే
బ్రహ్మయ్యార్యో బిరుదపదభాక్ స్వర్గతో భ్రాతృవర్యః. 3

శ్లో. బ్రహ్మన్ భ్రాతః కథ ముపరతః స్వచ్ఛవాత్సల్యసింధో !
దీనం త్యక్త్వా నమితశిరసం మాంచ పుత్రంచ భీతం
కాంతాం ఖిన్నాం విమలచరితాం త్వత్సపర్యానురక్తామ్
బంధుస్తోమం సహృదయజనం ధర్మసంస్థాం తవాప్తాం. 4

శ్లో. స్వర్యాత స్త్వం త్వరిత మనుజం మాం పరిత్యజ్య ముగ్ధం
లోకా బ్రూయుః స విబుధవరః కీర్తిశేషోహి జాతః
గేహే చాస్తే తదనుజపదో జ్ఞానవిజ్ఞానహీనః
కింతేన స్యా చ్ఛ్రుతిమతరిపూన్ కోహి ధీరోఽద్య జేతా ! 5

శ్లో. కం విద్వాంసం కుమతదళనం యామ చార్యం శరణ్యం
యజ్జిహ్వాగ్రే వసతి విమలా భారతీ భావరమ్యా
భాస్వా న్యాతో రిపుతిమిరహా యేన ధర్మాబ్జకోశం
లక్ష్మీయుక్తం వికసిత మభూత్ దేశకళ్యాణశక్తం. 6

శ్లో॥ తత్త్వం వేత్తుం శ్రుతిశిరసిజం మోక్షమార్గానుకూలం
సత్యం జ్ఞాతుం నిగమగదితం యజ్ఞకర్మానురూపం
సారం బోద్ధుం సరసవచసాం సాహితీశోభితానాం
భావం శ్రోతుం మునివరకృతే ధర్మశాస్త్రే నిగూఢం. 7

శ్లో. ఆగచ్ఛన్తస్తవ నివసనం తృప్తచిత్తాః ప్రయాతాః
అద్యాగన్తౄం స్త్వయి తు విరతే ప్రీణయేయం కథం భోః
అల్పజ్ఞోఽహం చకితహృదయ స్తేతు విజ్ఞానదక్షాః
జ్ఞాత్వా సారం మమ తనుతరం స్వర్గతః కోహి హేతుః. 8

శ్లో. ఆత్మా నిత్యో దివి హిస భవాన్ వర్తతే కీర్తికాయః
తస్మాద్ధైర్యం విబుధకృపయా! దేహి మే తాంచ మేధాం
నోచే ద్దేవ్యే తవతు సవిధం నిశ్చయం నాత్ర వర్తే
అత్రస్థం మాం బుధవర! జనా నీరసం నాద్రియేయుః 9

శ్లో. "దూరం మాగా నివస నికటే మేఽనుజాత్రైవ నిత్యం"
ఇత్యేవం త్వం వదసి సదయం కింతు గతోఽసి దూరం
కింతే న్యాయ్యం చరణపతితం భ్రాతరం న్యస్య యాతుం
దుర్దైవాన్మే త్వమసి విముఖో నాస్తి తే నిర్దయత్వం. 10

శ్లో. యావజ్జీవం తవఘనగుణాం శ్చింతయన్ ప్రేమరాశేః
ధ్యాయన్నేష్యే పదసరసిజే శ్రీకరే కాల మీడ్యే
స్వర్గాద్భ్రాత్రే బుధవర! కృపాదృష్టిభాగ్యం ప్రదేయం
గృహ్ణం స్తూర్ణం మమ నతితతీ రాశిసుప్రేమ యాస్మై. 11

ఓం తత్సత్.

పంతులుగారు చిన్ననాఁటినుండియుఁ గవిత్వమునం దభిరుచి గలవారు. చిన్ననాఁటినుండియు శ్రీరామభక్తులు. వీరి కవిత్వములు చాలవఱకు భక్తిభావభరితములు సరసములును. అట్టివి శ్రీరామకృష్ణపరమహంసచరిత్రము, శ్రీ గౌరాంగచరిత్రము (ప్రథమద్వితీయభాగములు) ఆగ్నేయాశుగము, ఆత్మనివేదనము మున్నగునవి. ఇంతియగాక వీరలు రచియించిన నాటకములు నవలలునుగూడఁ బ్రసిద్ధములే. ఆంగ్లభాష నలంకరించిన శ్రీవివేకానందుని వాగమృతధారలఁ దొలుత నాంధ్రులకుఁ జాలవఱకుఁ జవిచూపించిన మహాశయులు పంతులుగారే.

ఆంగ్లభాషకుఁ గాళిదాసనఁ బరఁగిన 'షేక్స్పియర్' మహాకవి రచియించిన నాటకములను గథలుగ ననువదించిరి భాషయం దాఱితేఱిన పెద్దలకేగాక బాలురకుఁగూడ నుపకరించువిషయములను బెక్కింటిని బాలవిజ్ఞానతరంగిణిగ్రంథమాలలో వ్యక్తము చేసియున్నారు. 'నానావిషయక విరచనములు' అను గ్రంథమునఁ బంతులుగారు వేర్వేఱుగఁ బ్రకటించిన రచనలనన్నిటి నొకచోఁ గ్రోడీకరించి, మతసారస్వతవిషయములఁ దమకుఁగల యున్నతాదర్శముల నన్నిటిని స్పష్టముగఁ దెల్పినారు.

ప్రాచీనాంధ్రభాషాసేవయన్నఁ బంతులుగారి కాదరము మెండు. వారు రచియించిన రచనలనన్నిటిని విశుద్ధాంధ్రభాషచేతనే యలంకరించిరి. నేఁటిభాషాసంస్కారములు మనభాష కెంతమాత్రము నుపకరింపఁ జాలవని పెక్కుతావుల నుపన్యసించియు వ్యాసములువ్రాసి ప్రకటించియుఁ దమ సిద్ధాంతములను సుస్పష్టముగఁ దెలిపియున్నారు. వీరల రచనలు, ప్రవర్తనలు, ఆంధ్రభాషకు, నాంధ్రులకును నాదర్శప్రాయములు ఇట్టి కవిసింహుని గోల్పోయిన ఆంధ్రభాషాకాననము సింహములేని కాననముఁ బోలియున్నదని చెప్పుట యతిశయోక్తి కాఁజాలదు. సర్వేశ్వరుఁడు శ్రీ పంతులుగారి యాత్మకు సుస్థిరశాంతిఁ నొడఁగూర్చుఁగాక.

బ్రహ్మనిర్యాణాక్రందనమ్.

వైద్యరాజ దంటు సుబ్బావధాని కవిరాజ విరచితమ్.

శ్లో. కాశ్యామపిచయే భట్టాః కాశీభట్టాః ప్రకీర్తితాః
తేషాంకులే సముత్పన్నో, బ్రహ్మార్యో బ్రహ్మవిద్వరః

శ్లో. ఆర్యవిజ్ఞానసంపన్న శ్చార్యవాక్యేష్టమానసః
వీర్యవాన్ ధృతిమాన్ ధీర శ్చార్యాణాం మతబోధకః. 2

శ్లో. ఆభాసబ్రహ్మతత్త్వం యన్నవబ్రహ్మమతాభిధమ్
నామమాత్ర మభూద్యస్య, బ్రహ్మణ స్సద్విమర్శతః. 3

శ్లో. ధర్మసస్యముషాం, నానాపక్షీణాం ప్రతిపక్షిణామ్
వాగురా యస్య వాగాహో శిలాపాతోఽంగభంగకృత్. 4

శ్లో. వీరో భీరు రసీశోఽభూ దీశో గాఢప్రహారతః
అలింగో భూ దహో లింగీ వాగ్వాదే యస్య దారుణే. 5

శ్లో. కాశీభట్టసుధీ ర్బ్రహ్మయార్య స్సత్యపరాక్రమః
త్రిలింగబ్రాహ్మణశ్రేష్ఠః ధర్మసంస్థాపకో మహాన్. 6

శ్లో. నేతా వైదికధర్మస్య భ్రాతా సుబ్బయ్యశాస్త్రిణః
త్రాతా సత్సంప్రదాయస్య విజేతా హ్యాతతాయినామ్. 7

శ్లో. బ్రహ్మీభూతస్స్వయం బ్రహ్మ బ్రహ్మతత్త్వప్రకాశకః
బ్రహ్మస్త్రసమవాక్ బ్రాహ్మీవరివస్యా విశారదః. 8

శ్లో. కుర్వంతు భారతా శ్చంద్రాః బ్రహ్మతేజోపబృంహితాః
కుమతధ్వాంతవిధ్వంసం కాశీభట్టసుధీ ర్యథా. 9

శ్లో. వేదా వైదికధర్మాశ్చ కవయః కావ్యసంతతిః
దేవతాయతనా దేవాః శిష్టా స్తత్సమ్మతం మతమ్. 10

శ్లో. రక్షితా బ్రహ్మణా సోఽపి బ్రహ్మీభూతో బతాధునా
కథం సంరక్ష్యతే ధర్మః కాలేఽస్మిన్ కలినాకులే. 11

శ్లో. ఏకో బ్రహ్మ విభు ర్భూత్వా స్వయం సర్వమదోఽభవత్
సర్వం బ్రహ్మమయం విశ్వం నిర్భయం నిరుపద్రవమ్. 12

శ్రీ॥ శే॥ కూచి నరసింహముపంతులుగారు.

ఆంధ్రభోజుల యాస్థానమున సింహత్రయ మని ప్రశస్తిగాంచిన దివ్యపురుషులలో నొక్కరును, ఆంధ్రాంగ్లభాషలయం దసాధారణమైన పాండితిని గడించినపెద్దలును, శ్రీ సూర్యరాయాంధ్రనిఘంటునిర్మాణమునకై మిక్కిలిఁ దోడ్పడిన ధీశాలురును, ఆదర్శపాత్రచరిత్రులును, విశుద్ధ గ్రాంథికభాషాసేవకులును, కవివతంసులునునగు శ్రీ కూచి నరసింహము పంతులుగారు 7-10-40 తేదిని దివి కేఁగినారని తెలుపుట పరిషత్తున కెంతయు విచారకరమగు విషయము.

శ్రీ నరసింహము పంతులుగారు 1866 వ సంవత్సరము డిసెంబరు 17 వ తేదిని జన్మించిరి. 1888 వ సంవత్సరమున పట్టపరీక్ష (B: A) యందుఁ గృతార్థులైరి. పిమ్మట ఎలమంచిలి, నరసాపురము, నూజివీడు మున్నగు తావులందు ఆంగ్లోన్నతపాఠశాలలలోఁ బ్రధానోపాధ్యాయులుగఁ బనిచేసి, స్కూల్ ఫైనల్ తరగతి విద్యార్థులకు విద్య గఱపుటయం దద్వితీయులను ప్రశస్తిని బడసిరి. పిమ్మట పిఠాపురమున వెలసియున్న ఆంగ్లపాఠశాలలోఁ బ్రధానోపాధ్యాయులుగ నియమింపఁబడి చిరకాల మచ్చటనే కడుదీక్షతో నధ్యాపకత్వమును నిర్వహించిరి. వీరల బోధనవిధానము కార్యనిర్వహణదక్షతయు సత్యుత్తమములని యానాఁటి యధికారు లందఱును బ్రశంసించియే యున్నారు.

తరువాత నాపదవినుండి విశ్రాంతినొంది శ్రీ పీఠికాపురాధీశ్వరుల యాదరమున గౌరవవేతనము నందుచు శ్రీ సూర్యరాయాంధ్రనిఘంటు నిర్మాణమునఁ జాల్గొనిరి. నిఘంటు ప్రథమభాగము, ద్వితీయభాగము కొంతవఱకును వెలువడునంతవఱకు వీరలా కార్యమునకుమిక్కిలిఁ జేయూఁతనొసఁగిరి. క్రమముగ దేహమందలి యనారోగ్యతచే నాకార్యస్థానమునఁ బనిచేయకున్నను, తుదివఱకుఁ జర్చలయందుఁ దమ నిర్ణయమును దెలుపుచునే యుండిరి. సూక్ష్మమయిన వాక్యములతో విస్తృతమయిన భావముల వ్యక్తీకరించుటయందును, విమర్శనమున మిక్కిలి నిదానముతోఁ గూడి యుండుటయందును శ్రీ పంతులుగారికి వారేసాటి.

శ్రీ కూచి నరసింహరాయనిర్యాణస్మృతి.

దాసరి లక్ష్మణస్వామి.

సీ. పుణ్యాత్ములైన దేవులపల్లి సోదర
కవివరుల్ సురలోక గాములైరి
మల్లాదిశాస్త్రి యిమ్మహి వీడి చనియెను
వేదులకవియు దివ్వీథి కేఁగె
చర్లాబ్ధిచంద్రుండుఁ జాలించె దేహంబు
నోలేటిగురుఁ డొందె నాకట దివము
పానుగంటికవియుఁ బడసెను త్రిదివంబు
వీరరాట్కవియును వెడలె నటకె
మొక్కపాటిదివ్యుండు మున్నె నాకముఁ జేరె
సుబ్బరాణ్మంత్రియుఁ జొచ్చె నభము
గీ. కాన నీకుఁ బృథ్వి పయి నుండఁగాదటంచుఁ
దలఁచి వారల నెల్లరఁ గలియఁగోరి
స్వర్గమున కేఁగినాఁడవె సంతసమున?
శిష్టజనగేయ! కూచి నృసింహరాయ!

మ. నరనాథు ల్గవిపండితు ల్పొగడఁగా నానాసుకావ్యావళుల్
స్థిరమౌ గ్రాంథికభాషవ్రాసి యశమున్ జేకొంటి వీ భూస్థలిన్
సురలోకంబునఁగూడ నీరచనలన్ జూపింపఁగా నేఁగితే
గురువర్యా! నరసింహరాయసుగుణీ! కూచ్యన్వయోద్యన్మణీ!
గీ. అభిలషింతువు నీ వనాయాసమరణ
దైన్యరహితజీవనములు మాన్యచరిత!
అట్టి కోరిక లీడేరె నయ్య! నీకు
నీశ్వరునికృప డెబ్బదై దేండ్ల కిపుడు.

క. నీయట్టి సుగుణజన్ముని
నీయట్టి దయాంతరంగు నిర్మలహృదయున్
నీయట్టి నియమశీలుని
నే యనువునఁ బడయనేర్తు మిఁక నీపృథివిన్.

గీ. ప్రేమమున నాస్వకీయచరిత్ర వ్రాయు
విధములెల్ల బోధించి బల్విధుల నాకుఁ
దోడ్పడితివి నిన్ మఱవనేర్తునె మదీయ
భావమునఁ గలనైన నాజీవితమున.

ఆ. గ్రామ్యభాషఁగాంచి కడుఁజింతిలుచు మీర
లఖిలబుధగణంబు లభినుతింపఁ
గూర్చినారు కాదె గురుశిష్యసంవాద
మైనభాగములుగ నాంధ్రఫక్కి.

గీ. తెలుఁగుబాసయె దెలియని దేవనాథు
సన్నిధిని గ్రామ్యవాదముల్ సలుపవచ్చు
నేమొ యలగిడ్గుమూర్తి నీవెట్టు లతని
కుత్తరం బొసంగెదవొ జాగ్రత్తసుమ్ము.

క. శాంతస్వభావుఁడవు సు
స్వాంతుండవుఁ బండితుఁడవు నగునీయశమా
శాంతముల నిండె సతతము
శాంతినిఁ గనుమయ్య! నీవు సర్వేశుదయన్.

మిత్రస్మృతి.

కావ్యకలానిధి పిసుపాటి చిదంబరశాస్త్రి.

చ. ఒకనియమంబునందు తలయొగ్గుట నేర్చిన దాది గాఁగ నొం
డొకపథమందు వర్తిలక యుండెడివాఁడును గూచివంశవా
ర్ధికి శశియైనవాఁడును గతించె నృసింహుఁడు నాసుతుం డటం
చకట ధరిత్రి వర్షమను నశ్రువు లుప్పతిలంగ నేడ్చెడిన్.

ఉ. కూచి నృసింహుఁ డేఁగె సురకోటులు పిల్చిరొ నీతిబద్ధునిన్
జూచెడి వేడ్కతోడ మధుసూదనుఁ డేమయినం దలంచెనో
కాచముఁ జూచినన్ గపివికారము లెత్తెడు నీయుగంబులో
నీచగుణంబు పొల్పడక నిల్చినవానిఁ గవుంగిలింపఁగన్.

కాశీఖండము.

సూరిగారి పాఠపు సొగసులు.

వ్యాకరణవిద్యాప్రవీణ, చిలుకూరి పాపయ్యశాస్త్రి.

శ్రీనాథుఁడు ప్రౌఢనిర్భరవయఃపరిపాకమున మనసార భీమనాథునిఁ గొలిచియుఁ, దృప్తి నందక, కాశీవిశ్వేశ్వరచరణారవిందసంసక్తమనస్కుఁడై తనకవితాపరిపాకము నంతను నీ కాశీఖండమున వెల్లివిరియఁ జేసినాఁడు. కల్పనవైచిత్రియందును, పదప్రయోగములందును, ధారాపాటవప్రదర్శనమునందును, అద్భుతశక్తి నంగీకరించినాఁడు. అతఁడిందు నిరూపించిన శాస్త్రసంప్రదాయములు, భాషా సంప్రదాయములును, ప్రతిభావంతులకుఁగూడ దురూహములుగ నున్నవి.

నేఁటికి ముద్రితములైన కాశీఖండపుఁ బ్రతులలోఁ దాదృశసంప్రదాయవిరుద్ధములగు పాఠము లెన్నియో గానవచ్చుచున్నవి. వ్రాఁతప్రతులు పెక్కింటితో సరిచూచి, పరిష్కరించి ప్రచురించినచో నట్టి విరోధము లుండుట కవకాశ ముండదనుటలో నావంతయు సందియము లేదు. సూరిగారు నిఘంటునిర్మాణమునకై గడఁగినపుడు, ఎంతయో కష్టించి తాటియాకుఁబ్రతులఁ బెక్కింటిని దడవి చాలవఱకు సంప్రదాయావిరుద్ధములగు పాఠములను సేకరించి తమనిఘంటుపదసూచికలో వ్రాసికొనియున్నారు.

వారు గ్రహించిన పాఠములే వ్రాఁతప్రతులందలి పాఠములకు సరిపడుచు సరసములుఁ గానవచ్చుచున్నవి. అట్టివాని నొక కొన్నిటి నీక్రిందఁ బొందుపఱుచుచున్నాఁడను.

పాఠభేదములను దెలుపునపుడు వ్రాఁతప్రతులను గ్రమముగ క, గ, చ, ట, త, ద, ప సంజ్ఞలతో వ్యవహరించెదను. సంఖ్యలును—118, 1229, 2302, 2884, 4337, 1576, 4377 ను.

౧

ఉ. అట్టిదివో పురాణము మహత్త్వము సూతుఁడు తద్విదుండు గాఁ
బట్టి కనిష్ఠజన్మమునఁ బ్రాకృతుఁ డయ్యును రుద్రభావులై

నట్టి మహామునీంద్రులకు నంబుజసంభవునంతవారికిన్
దిట్టతనంబుమీఱ నుపదేశము సేయుచునుండు బ్రహ్మమున్.

ప్రథమాశ్వాసము. 76 ప.

ఇయ్యది ముద్రితప్రతులయందలి పాఠము. పై రేఖాంకితస్థలమునఁ జిన్నయసూరిగారు వ్రాసికొనిన నిఘంటుపదసూచికలో మాత్రము "ప్రాకృతుఁడయ్యు నురుప్రభావులై నట్టి" యను పాఠమే గానవచ్చుచున్నది. పరిషత్పుస్తకభాండాగారమునందలి తాటియాకుప్రతులలో క.త. ల రెండింటను "ప్రాకృతుఁడయ్యు నురుప్రభావులై నట్టి" యనియు, మిఁగిలిన నైదుప్రతులందును "ప్రాకృతుఁడయ్యు నురుప్రభావుఁడై యట్టి మహామునీంద్రులకు"... అనియును గానవచ్చెడిని. రుద్రభావులై నట్టి యనుపాఠముమాత్ర మెక్కడను గానరాదు.

సూతుఁడు పురాణమహత్త్వవేత్తయగుటచేఁ గనిష్ఠజన్మమునఁ బామరుఁడయ్యును మహాప్రభావోపేతులైనయంబుజసంభవునంతటిమహామునీంద్రులకుఁగూడఁ బరబ్రహ్మస్వరూపమును దెలుపుచుండును.— అనునది సూరిగారిపాఠమునకు భావము. అర్థసారళ్యమున కీపాఠమే మిక్కిలి నుపకరించుచున్నది. రుద్రభావులైన మహర్షులకు బ్రహ్మోపదేశ మక్కఱ లేదుగావున ముద్రితపాఠమున సారస్యము గానరాదు.

౨

సీ. ఆది మనోమయం బగు నొక్క చక్రంబు
కల్పించె బ్రహ్మ జగద్ధితముగఁ
గల్పించి యాబండికలు డొల్చె సత్యలో
కంబుననుండి యా కమలగర్భుఁ
డది డొల్లి గిరివిష్టపాంతరంబులు దాఁటి
క్రమముతో భూమిచక్రమున వ్రాలె
వ్రాలి రంహస్స్ఫూర్తి వచ్చివచ్చి ధరిత్రి
నిమ్నోన్నతుల శీర్ణ నేమి యయ్యె

నేమి విరిసినకతన నన్నేలనెలవు
నైమిశం బయ్యె నదియె తా నైమిశంబు
దన్మహాపుణ్యవనమున ద్వాదశాబ్ద
సత్త్రయాగంబు గావించె శౌనకుండు.

ముద్రితప్రతులపాఠ మీతీరున నున్నది. "అది జొల్లి" యను చోట "అది త్రొల్లి" యని సూరిగారి పాఠము. గ. త. ద. ప. ప్రతుల నాల్గింటను "త్రొల్లి" అనియే కలదు.

ఇంక "నైమిశం బయ్యె" ననుచోట "నేమిశంబయ్యె" ననియే సూరిగారి పాఠము. ద. ప. ప్రతులరెండింటను నిట్టి పాఠమే గానవచ్చుచున్నయది.

విద్యాధికారియుఁ, దర్క-వ్యాకరణాది శాస్త్రములయందుఁ గూలంకషపాండిత్యముతో నొప్పిన శ్రీనాథుఁ డీపాఠమునే గ్రహించియుండును. ఇట నీయర్థమే శాస్త్రసమ్మతము. ఏమందురా?

నైమిశేఽనిమిషక్షేత్రే మునయః శౌనకాదయః

భాగవతము ప్రథమస్కం. ౧. అ. శ్లో. ౪

అనుశ్లోకవ్యాఖ్యానావసరమున శ్రీధరస్వామి నైమిశశబ్దవ్యుత్పత్తి నిట్లు దెలిపియున్నాఁడు.

"నైమిశ ఇతి-బ్రహ్మణా విసృష్టస్య మనోమయస్య చక్రస్య నేమిః శీర్యతే కుంఠీభవతి యత్ర తత్, నేమిశమ్ నేమిశమేవ నైమిశమ్."

అనఁగా బ్రహ్మచే సృజింపఁబడిన మనోమయచక్రముయొక్క యంచు, ఎక్కడ శిథిలమగునో యాక్షేత్రము నేమిశము. అదియే నైమిశము. నేమిశశబ్దముకంటె స్వార్థమున అణ్ ప్రత్యయము చేయఁగా నైమిశమను రూపము సిద్ధించును.

ఈయర్థమున కుపబృంహకములగు శ్లోకములు వాయుపురాణమున నిట్లున్నవి.

ఏత న్మనోమయం చక్రం మయా యత్ర విసృజ్యతే
యత్రాస్య శీర్యతే నేమిః సదేశ స్తపస శ్శుభః
ఇత్యుక్త్వా సూర్యసంకాశం చక్రం సృష్ట్వా మనోమయం
ప్రణిపత్య మహాదేవం విససర్జ పితామహః
తేఽపి హృష్టతమా విప్రాః ప్రణమ్య జగతాం ప్రభుం
ప్రయయు స్తస్య చక్రస్య యత్రనేమి ర్వ్యశీర్యత
తద్వనం తేన విఖ్యాతం నైమిశం మునిపూజితమ్.

ఇట్టి పురాణప్రసిద్ధములైన శ్లోకముల భావములను మనమునం దిడికొనియే పై పద్యమును శ్రీనాథకవి రచించియున్నాఁడు. "నేమిశ మేవ నైమిశమ్" అను శాస్త్రీయవివరణమునకు 'నేమిశంబయ్యె నదియె తానైమిశంబు' అనునది తెనుఁగువివరణము. కావున నిట సూరిగారు గుర్తించిన పాఠమే సొగసుగా నున్నది.

3

సీ. పూచిన కొరవిపూఁబొదరింటిచందానఁ
            గత్తెర యొక్కచోఁ గదలకుండె
నొకచోఁ దగుల్పడె నుపకారికొఱటికిఁ
            దరమైన రోహిణీతారకంబు
నొకచోఁ బునర్వసు పూఁగె వృక్షముకొమ్మ
            సుడివడ్డ ముత్యాలసోఁగువోలె
శయనించె నొకచోట శ్రవణనక్షత్రంబు
            గుంటిమీఁదటి ప్రత్తికొండువోలె
స్వాతిచిత్తలు తోరణ స్తంభయుగము
ననుకరించుచు నొక్కచో నత్తమిల్లెఁ
జిఱుతవోయిన మూఁకటి చెలువుఁ దాల్చి
హత్తె నొకచో విశాఖ వింధ్యాద్రియందు

ఇదిముద్రితప్రతులందలి పాఠము. ప్ర. ఆ. 138 ప.

వింధ్యావరోధమున నక్షత్రమండలముల సంచలనము కుంఠీభవించె నని తెలుపుటకై కవి యీపద్యమును జమత్కరించినాఁడు.

"సుడివడ్డ ముత్యాల సోఁగువోలె" అనుచోట సూరిగారు "జోగు=నావ" అనునర్థమును వ్రాసికొని "సుడివడ్డముత్యాలజోగువోలె" అని యుదాహరించినారు. తాటియాకుఁబ్రతు లేడింటను "ముత్యాలజోగువోలె" అనియే కలదు. ఇట నీపాఠమే రమ్యముగ నున్నది. ఒకచోట వృక్షముకొమ్మను దగుల్కొని పునర్వసునక్షత్రము సుడిలోఁబడిన ముత్యాలనావవలె నూఁగులాడుచుండె నని భావము. "ముత్యాల సోఁగు" అను పాఠము గ్రహించినచో ముత్యాలసరమునకు సుడిలోఁబడి యూఁగులాడుట తటస్థింపదు గాన నాపాఠ మంత సమంజసముగ నుండ నేరదు.

జ్యోతిశ్శాస్త్రసంప్రదాయము ననుసరించినను పునర్వసునక్షత్రము నావను బోలియుండునని ప్రసిద్ధి. మఱియు సముద్రమునఁబడిననావతోఁ బోల్చుపరిపాటి యీతనికి హెచ్చు. చూడుఁడు !

"మార్తాండుండు కొండప్రక్కం జిక్కి కడలి మొగయక్కలిం దగులువడిన జోగునుం బోలె నెనురుసడవ మరలం బఱవనేరక చీకాకు పడియున్నవాఁడు."   కాశీ. ౨ ఆ. ౯౦ వ.

గీ. మహిళ, లావణ్యవార్ధిలో మదనుఁ డెక్కి
  కప్పురపు జోగు కంటిమి కంటిమనుచు. ... ... నైష. 3 ఆ. ౧౦౧ ప.

శబ్దరత్నాకరకర్తలుమాత్రము సోఁగు=సరము అనునర్థమున "సుడివడ్డముత్యాలసోఁగుఁబోలె" అని యుదాహరించియున్నారు. కాని వ్రాఁతప్రతులన్నిటితో సరిపడుచు శాస్త్రసంప్రదాయమునకును సరిపడిన సూరిగారిపాఠమే సరసమని సహృదయులకుఁ దోఁపకమానదు.

మఱియు నీపద్యమునందే "చిఱుతవోయిన మూఁకటి చెలువుఁ దాల్చి" యనుచోట "చిఱువవోయిన మూఁకటి చెలుఁవుదాల్చి" అని కలదు. క. గ చ. ట. నాల్గింటను నిట్టిపాఠమే కలదు. ద. ప్రతిలో

"చిలువవోయిన"యనియు, ప. ప్రతిలో చిఱుదవోయిన యనియుఁ గలవు. 'చిఱుతవోయిన' అనుపాఠము గానరాదు. దీనికిఁ దర్వాతి పద్యమున జిహ్వవివేకంబు చిఱుతవోవ అనుచోటఁగూడ చిఱువవోవ యనియే సూరిగారు వ్రాసికొన్నారు.

చిఱువ=మొత్త్రి యను నర్థముగూడ నటఁ గాన్పించుచున్నది. మొత్త్రి పడిన మూఁకుటి చందమున విశాఖనక్షత్రము వింధ్యాద్రియందు హత్తుకొనె నను నర్థమం దెంతో సరసత్వము గానవగును. నైషధమందును నీచిఱువవోయె నని ప్రయోగించినచోట చిన్నవోయె నని ముద్రిత ప్రతులయందుఁ బాఠము గాన వచ్చుచున్నది.

గీ. వగవ నేటికి నేమనవచ్చు నిపుడు
  చేతనాహాని కార్యంబు చిన్నఁబోయె నై 3. ఆ. ౯౭ ప॥

సూరిగారి నైషధనిఘంటుపదసూచికయందును బరిషత్పుస్తక భాండాగారమునందలి వ్రాఁతప్రతులు పెక్కింటను కార్యంబు చిఱువవోయె" అనియే గలదు. పెక్కుప్రతులలో నొక్కటే తీరునఁ గానవచ్చు సూరిగారి "చిఱువవోయిన" అను పాఠ మిట గ్రహింపనగును.

౪

సీ. గీ. పయ్యెదయు నిగ్గుఁబాలిండ్లఁ బ్రాఁకనీక
  తఱుచు పూయుదు రోడల గంధంబుఁ బసుపు... ...
  కాశీ. 3 ఆ. 109 ప.

ఇయ్యది ముద్రితప్రతులందలి పాఠము. సూరిగారు "తఱుచు పూయుదు రోలగందంపుఁబసుపు." అనుపాఠమును వ్రాసికొనినారు. వ్రాఁతప్రతులందును నిట్టిపాఠమే గలదు. శ్రీనాథుఁడు కాశీ. 3. ఆ. 212 వ పద్యమునను, నైషధము 6 ఆ-68 వ పద్యమునను "ఓలగంధముతో" 'ఓలగందంపుఁబసుపు' అని ప్రయోగించినాఁడు; కావున నిటఁగూడ "ఓలగందంపుఁ బసుపు" అను పాఠమే సరసమయినదని గ్రహింపనగును.

16. ఆంధ్రఛ్ఛందము. 515

ఇందు 28 పత్రములుగలవు. వ్రాఁత చక్కనిది. తప్పు లంతగ లేవు. గ్రంథపాతము లేదు. వ్రాయసగానిపేరు లేదు. ప్రతి యంత పురాతనము గాదు. పత్రములు బాగుగానేయున్నవి. కవిపేరు తెలియదు. ఇటఁ జర్చింపఁబడిన విషయములు.

గణములు, గణప్రస్తారక్రమము, షట్ప్రత్యయములు, గణదశ ప్రాణములు, పొంతులు, దేవరాక్షసమనుష్యగణములు, రసవిద్వేషములు, యతులు, శకటరేఫములు, వృత్తలక్షణములును. లక్షణములు లక్ష్యములు చాలవఱకు స్వతంత్రములే. యతుల కుదాహరణములుమాత్రము కావ్యాలంకారచూడామణి, కాశీఖండము, మనుచరిత్రము, జైమినిభారతము, భాస్కరరామాయణము మున్నగు ప్రాచీనగ్రంథములనుండి కైకొనఁబడినవి. కాఁగా నీప్రతి యసమగ్రమై గానవచ్చెడిని.

గ్రంథారంభము:—

క. శ్రీవనితాసముద్భూతన
యావక్షోజార్ద్రకుంకుమాంకితవక్షుని
పావనతరచారిత్రున్
సేవింపఁ దలంతు వాంఛ శ్రీరఘురామున్.

సంజ్ఞాప్రకరణము:—

క. వృత్తంబులు గణబద్ధము
లుత్తమమగు జాతులెల్ల నొనరఁగ మాత్రా
యత్తంబులు లఘువగు పురు
షోత్తమ యొకమాత్ర గురువు లోలి ద్విమాత్రన్.

గ్రంథాంతభాగము:—

అంద ప్రియకాంత—
నయనయ సల్‌గ-న్ దశయతి నాన్ప్రియకాంతన్.

17. లక్షణగ్రంథము. 552

ఇది యొక సంకలితలక్షణగ్రంథము. ఇందుఁ దొలుత 22 పత్రములు కేతన ఆంధ్రభాషాభూషణము, పిమ్మట 64 పత్రములు-వేంకటేశాంధ్ర నిఘంటువు, ఆవెనుక 11 పత్రములు పైడిపాటి లక్ష్మణకవి ఆంధ్రభాషారత్నాకరము. అటుమీఁద వారణాసి వేంకటరాయప్రణీతంబైన ఆంధ్రకుసుమాకరము, పిమ్మట 9 పత్రములు లక్షణచంద్రికయు, ఆవెనుక అద్దంకి రామదాసవిరచితంబైన సకలలక్షణసారమును గలవు. పత్రములు బాగుగనున్నవి. గ్రంథపాతములు లేవు. వ్రాఁత బాగుగనే యున్నది. తప్పులు మెండు.

—లక్షణచంద్రిక—

ఇందలి లక్షణచంద్రికలో, గురులఘువిచారము, గణస్వరూపము, వృత్తలక్షణము, యతిప్రాసప్రకరణములునుగలవు. అసంపూర్ణము. కవిపేరు గానరాదు.

గ్రంథారంభము:—

గీ శ్రీమనోధననుతచర్యశివమహేశ
సర్వవత లసదచలాత్మజాకళత్ర
బాలజనములకెల్ల విస్పష్టముగను
జేతు లక్షణచంద్రిక చిత్తగించు.

సీ. పూర్వకవులకు భక్తితో మ్రొక్కి నూత్న
కవుల వేడ్క నుతించి కాకవుల విడిచి
లఘుతరంబుగ జనులు సులక్షణంబు
దెలియ లక్షణచంద్రిక దెలుపు దీశ.

గ్రంథాంతభాగము:—

ప్రాసలకు ద్విప్రాసము-పెద్దిరాజు అలంకారమున-

క. క్రమముల పాదాదులయం
దమలములై రెండుమూఁడు నక్కరములవే

సమరినయది ద్వంద్వప్రా
సము లనఁగాఁ బరగువానిఁ జనుఁ గృతులందున్.

—సకలలక్షణసారము.—

ఇందు అక్షరగణాదిలక్షణములు, వృత్తలక్షణములు లక్ష్యములు, యతులస్వరూపోదాహరణములును గలవు. లక్ష్యములు చాలవఱకు స్వతంత్రముగ రచించిన పద్యములే. కొన్నిమాత్రము భారతమునుండి కైకొనఁబడినవి.

గ్రంథారంభము:—

క. శ్రీమనుకులాబ్ధిసోమా
సామజవర వరదనీల జలదశ్యామా
కామారివినుతనామా
శ్రీమందిర రామతీర్థ సీతారామా.

అవధరింపుము-అద్దనూరికుల సుధాబ్ధీందుఁడగు శ్రీనివాససుతుఁడ రామదాసనామధేయుఁడను, సుజనవిధేయుండ నీపాదజలజసేవకుఁడను జానకీపతి—ఇందుఁజేర్కొనిన యతులు.

క. స్వరవర్గాఖండప్రా
ద్యురుబిందు ప్లుతములును బ్రయుక్తాక్షరముల్
పరువడి నెక్కటి పోలిక
సరసయనన్ బదియువిధము లనఁ జను వళ్లన్.

గ్రంథాంతభాగము:—

గీ. ఎంతదుష్టాత్ముఁడైన నీకృ నృహరి శౌరి
యిందిరానాథ గోవింద కృష్ణ వరద
యినకులాధీశ యన దయావృష్టి నేలె
డా దయాసాంద్ర రామతీర్థాచలేంద్ర.

"నలనామ సం॥ ఆషాఢ శు ౩ శుక్రవారంకోజన శేనాధిపత్యం శేషాచార్యులు వ్రాసినది అని తలచవలెను" అని కలదు.

18. లక్షణగ్రంథము. 1083

ఇందు 50 పత్రములుగలవు. వ్రాత చక్కనిది. తప్పులంతగలేవు. పదిపత్రముల తుదిభాగములు తునిగిపోయినవి. కవిపేరు గానరాదు. వ్రాయసగానిపేరును లేదు. గ్రంథపాతము లేదు.

తొలుత రెండుపత్రములందు కావ్యప్రకాశికలోని శ్లోకములు కొన్నిగలవు. ఆవెనుక నీలక్షణగ్రంథభాగము.

అక్షరములు-తదధిదేవతలు, గణములు—తత్ఫలములు, గ్రహమైత్రివిరోధములు, ప్రాసరీతులు, యతులగతులుమున్నగునవి నిరూపింపఁబడినవి. యతుల కుదాహరణములు-భారతము, భాస్కరరామాయణము, కాశీఖండము, కావ్యాలంకారచూడామణి, పారిజాతాపహరణము, శ్రీరంగమాహాత్మ్యము, క్షేమేంద్రము, మున్నగువానినుండి కైకొనఁబడినవి.

గ్రంథారంభము:—

శా. శ్రీవాణీగిరిజేశదంతిముఖరాజీవాక్షులం గొల్చి వా
గ్దేవిం జిత్తములోన నిల్పుకొని శక్తింభక్తిఁ గీర్తించి నా
నావిద్వత్సభలం మందిం దెలిపి నూత్నప్రౌఢ కావ్యక్రియా
ప్రావీణ్యంబున నుల్లసిల్లు కవితాప్రాజ్ఞుండనై యొప్పెదన్.

క. వానునకును వంతుంకును
మానునకును మంతుఁడుం గ్రమంబున శాబ్దా
సీనాంతనకారముపై
మానింప విభక్తి లెక్క మఱియొకచోటన్.

గ్రంథాంతభాగము:—

తభజంబువసంతరాజాకారవసంత తిలకంబగు గాయు.

19. లక్షణగ్రంథము. 34

ఇందు 100 పత్రములు గలవు. వ్రాత యొకతీరుగ నున్నది. పత్రములు శిథిలములు గాలేదు. తప్పులు హెచ్చు. వ్రాయసగాని పేరు గానరాదు.

క్రమముగ- 3½ పత్రములు కవిజనాశ్రయమునందలి దోషాధికారము, 11½ పత్రములు కవిసర్పగారుడము, 4 పత్రములు చిత్రకవి పెద్దన లక్షణసారసంగ్రహమునందలి యతిలక్షణోదాహరణములు, 2 పత్రములు సంస్కృతశబ్దములు, 3 పత్రములు గౌరన లక్షణదీపికలోని యారంభభాగము, 23 పత్రములు యతిప్రాసస్వరూపోదాహరణములు, 13 పత్రములు ఆంధ్రభాషాభూషణము, 15 పత్రములు అక్షరగణాది దేవతాస్వరూపము, 14 పత్రములు అంగజవిజయమును గూడియున్నవి, కాఁగా నిందు ఆంధ్రభాషాభూషణము పూర్ణముగను, మిగిలిన గ్రంథభాగము లసంపూర్ణముగ నున్నవి. ఛందస్సునకు సంబంధించిన వివిధ గ్రంథస్థలక్షణములు మాత్ర మధికముగ నున్నవి.

20. లక్షణగ్రంథము. 4154

ఇందు 10 పత్రములుగలవు. వ్రాఁత బాగుగలేదు. తప్పులు మెండు. వృత్తలక్షణములు, గణముల శుభాశుభవిచారములును గలవు. కవిపేరుగాని వ్రాయసగాని పేరుగాని కానరాదు.

21. లక్షణగ్రంథము. 2808

ఇందు 11 పత్రములు గలవు. వ్రాఁత తిన్ననిది గాదు. పత్రములు శిథిలములు. లక్షణములు కవిజనాశ్రయముమున్నగు వానినుండి గైకొనఁబడినవి. అక్షరగణముల స్వరూపములు, మాతృకార్చన విధానమును నిందుఁ వ్రాయఁబడినవి. లక్షణములే గాని లక్ష్యములు లేవు.

22. ఆంధ్రఛందస్సు. 3817

ఇందు 33 పత్రములుగలవు. వ్రాఁత తిన్ననిదిగాదు, అయినను తప్పు లంతగ లేవు. విషయము క్రమబద్ధముగ లేదు. పత్రములు మొదటను జివరను మునిఁగి పోయినవి,... "సరసయ్యగారి ఛందస్సులో చూచి తాడికొండ వీరభద్రప్ప స్వహస్తంగా వ్రాసుకోటమయ్యినది" అని యొక పత్రమునఁ గలదు. కొన్నిలక్షణములు భీమనఛందస్సులోనివి, మఱికొన్ని

యితర ఛందస్సులలోనివిని గలవు. అక్షరగణస్వరూప ఫలవిచారము గలదు.

23. లక్షణగ్రంథము. 281

ఇందు 40 పత్రములు గలవు. వ్రాత సరిగాలేదు. తప్పులు మెండు. పత్రము లటనటఁ గ్రిమిదష్టములు, శిథిలములును. వ్రాయసగాని పేరు గానరాదు. క్రమముగ 11 పత్రములు యతుల స్వరూపోదాహరణములు, 13 పత్రములు వివిధవిషయములు, 16 పత్రములు ఆంధ్రభాషార్ణవమును గలవు. యతులలక్షణములు కవిసర్పగారుడము మున్నగువానినుండి కైకొనఁ బడినవి.

ఇందుఁ గూర్పఁబడిన భాగములన్నియు నసంపూర్ణములే.

24. బాలబోధచ్ఛందస్సు. 909

ఇందు 40 పత్రములు గలవు. వ్రాత యొకతీరుగ నున్నది. తప్పులు మెండు "ప్రమాదీచ ఆషాఢ బ. ౧౦. శుక్రవారంనోజున దెంకలూరి శ్రీరామలింగమూర్తి భీమన్నగారి ఛందము పూర్ణముగా వ్రాసెను" అని 25 వ పత్రమునఁ గలదు. కాని లక్షణము లొక్క భీమనఛందము నుండియేగాక కవికంఠపాశము, లక్షణదీపిక, సాహిత్యరత్నాకరము, సాహిత్యచంద్రోదయము వాదాంగచూడామణి మున్నగువానినుండి కైకొనఁబడినవి. లక్ష్యములును నారాయణశతకము, భీమనచాటుధార, జైమినిభారతము, మనుచరిత్రము, విజయవిలాసము, కుసుమాయుధకవి కృష్ణవిజయము, శ్రీనాథుని వీథినాటకము, కాశీఖండము, శ్రీరంగమాహాత్మ్యము, కళాపూర్ణోదయము, నీతిభూషణము, రఘుపతిశతకము, విశ్వేశ్వరశతకము, నాచనసోముని వసంతవిలాసము, విష్ణుచిత్తీయము, నన్నెచోడుని కుమారసంభవము, పండితారాధ్యుని శివతత్త్వసారము మున్నగువానినుండి కైకొనఁ బడినవి.

గ్రంథారంభము :—

క. అందముగ బాలబోధ
 చ్ఛందంబొనరింతు విబుధజనులకుఁ గర్ణా
 నందముగఁ బూర్వసత్కవి
 బృందము వచనానుసరణిఁ బ్రీతి దలిర్పన్.

గ్రంథాంతభాగము :—

వర్గవళ్లకు—

ఉ. భానుకులేశుకంపఁ దనబంధురకీర్తులు చెంగలింప నా
 జానకి సంతసింప సురశత్రుల గుండెలు నావలింప స
 న్మానముగా నటింప దశమస్తకుఁ గొంప వహింపవే భళీ
 మానిత శౌర్యవంత హనుమంత మరంత పరాక్రమోన్నతా.

ఇందుఁ దొలుత నక్షరగణస్వరూపములు, పిమ్మట ప్రాసములకు యతులకు లక్షణోదాహరణములు, వృత్తలక్షణములు, గణాధిదేవతలు తత్ఫలములు, మున్నగునవిగలవు. ఇంతకుముందు పేర్కొనిన 3488 వ సంఖ్యగల ప్రతిముందలి యతిస్వరూపోదాహరణములు, నిందలి యతిస్వరూపోదాహరణములు నొక్కటిగానున్నవి. కాని ప్రకరణములలో మార్పు గానవచ్చుచున్నది. ఆప్రతిలో సంధిశబ్దసమాసాది లక్షణములధికముగనున్నవి.

మచ్చునకిందలి యొకఘట్టము :—

అఖండవడికి లక్షణము :—

ఉ. మానుగ విశ్రమాక్షర సమన్వితమై స్వరమూదినం దదీ
 యానుగుణాక్షరంబె కొనినైనను జెప్పఁగ నొప్పు నీక్రియన్
 భానుసహస్రభాసి వృషభాధిపుఁడన్నటు లర్థయుక్తమై
 పూనినచో నఖండవడి పొల్పగు నాదికవిప్రణీతమై.

ఇందుకు నుదాహరణము :—

ఉ. మానుగ నింద్రచంద్రగణమధ్యమునందు యతిప్రయుక్తమై
కానఁగనైనఁ దత్స్వర వికల్పముసేయక యట్టివర్ణమే
పూన నఖండనామవళి పొల్పగునాదికవి ప్రణీతమై
భానుసహస్రభాసి వృషభాధిపుఁ డన్నటు లర్థయుక్తమై.

ఇందుకు సూత్రము లక్షణవిలాసము.

సీ. వినుమఖండయతికి విశ్రమస్థానంబు
నందర్థయుక్తమౌ నట్టిపదము
విభజించి చూడఁగా విరతి దాపలికడ
యక్షరంబు-లింద్రగణము లగుచు (?)
వలపలిమాత్రలు వలనొప్ప నవి చంద్ర
గణములైయుండ నఖండ మంద్రు
గాక యఖండమై గణములుపొందక
నవి సమాసముతోడ నలరియున్న
నన్యపదమైన నిత్యసమాస మంద్రు
అట్టిసంధులు దెలిసిన యార్యులకును
రంగధాముండు కరుణాంతరంగుఁ డగుచు
నిత్యసుఖ మిచ్చుఁ గృతులందు నిలుచునట్లు.

ఆ. వె. ఈ యఖండవడి మహితబుద్ధి తెలియని
వారు చెల్లదనుట గారణముగ
చతురబుద్ధి పెక్కుసమ్మతులి వ్రాయుదు
నిచ్చ సుకవివరులు మెచ్చుగాఁగ.

ఇందుకులక్ష్యములు, విరాటపర్వము, రామాయణము, జైమినిభారతము, మహాకవిప్రయోగము, శ్రీనాథుని వీథినాటకము మున్నగువాని నుండి చూపఁబడినవి.

25. లక్షణగ్రంథము. 483

ఇందు 24 పత్రములు గలవు. వ్రాఁత యొకతీరుగ నున్నది. తప్పులు మెండు. కవిపేరు తెలియదు. వ్రాయసగానిపేరు గానరాదు. పత్రములు తుదిని శిథిలము లయినవి.

తొలుత సులక్షణసారములోనిపద్యము లొకకొన్నిగలవు. యతిప్రకరణము 909 సంఖ్యగల బాలబోధచ్ఛందమునందలి యతిప్రకరణముతోఁ జాలవఱకు సరిపడుచున్నది. అక్షరములు, గణములు, రాసులు, వృత్తములు, ప్రాసములు, యతులు మున్నగువాని లక్షణోదాహరణము లిందుఁగలవు. కాఁగా నీప్రతియసమగ్రము.

గ్రంథారంభము.

క. శ్రీవల్లభయతిగణ సం
సేవితపాదారవిందుఁ జింతితఫలదున్
భావజగురు నలఘుచ్ఛం
దోవినుతు మురారి భక్తితో వినుతింతున్.

గ్రంథాంతభాగము.

కవిసర్పగారుడే:—

మ. అనలుం డీసుఁడు రాశి మేషము గ్రహంబౌ భౌముఁ డక్షార సం
ప్రణతిన్ గృత్తిక దైత్యమాగణము వైరాజ్యంబు వంశంబ మే
కనెఱిన్ యోనిఫలంబు భీరసము శృంగారంబు సత్కాంతితో
కసదచ్ఛచ్ఛవి మించు నా రగణ మేకాలంబు ధాత్రీస్థలిన్.

వాదాంగచూడామణౌ శ్రీ శ్రీ శ్రీ

---

26. కవిజనాశ్రయము. 3

ఈప్రతి 111 పత్రములు కలది ఇందుఁ దొలుత 43 పత్రములు మండ లక్ష్మీనృసింహకవి రచించిన ఆంధ్రకౌముదియు, ఆవెనుక 68 పత్రములు కవిజనాశ్రమును. వ్రాఁత బాగుగనేయున్నది. తప్పు లంతగలేవు.

గ్రంథపాతము లేదు. కవిజనాశ్రయమున షట్ప్రత్యయాధికారాంత భాగము వ్రాయఁబడినది.

27. కవిజనాశ్రయము. 65

ఇందు 25 పత్రములు గలవు. పత్రములు శిథిలములుగా లేవు. వ్రాఁత యొకమాదిరిగ నున్నది. గ్రంథపాతము లేదు.

గ్రంథారంభము:—

క. శ్రీవల్లభు యతిగణసం
సేవితపాదారవిందుఁ జింతితఫలదున్
భావజగురు నలఘుచ్ఛం
దోవినుతు మురారి భక్తితో వినుతింతున్.

అక్కలుల ప్రస్తావనిర్ణయముతో నీభాగము ముగిసినది.

28. కవిజనాశ్రయము 164.

ఇందు 114 పత్రములు గలవు. క్రమముగ 94 పత్రములు రంగరాట్ఛందమును, 10 పత్రములు టీకలతోను ప్రస్తారపటములతోను గూడిన కవిజనాశ్రయమునందలి పద్యములును, 10 పత్రములు నానార్థనిఘంటువును గలవు. రంగరాట్ఛందమునఁ దొలిపత్రము లేదు. పిమ్మట గణలక్షణములతో నీగ్రంథ మారంభింపఁబడినది. వ్రాఁత చక్కగ నున్నది. తప్పు లంతగ లేవు, వ్రాయసగానిపేరు గానరాదు.

గ్రంథారంభము:—

క. శ్రీకాంతాది ప్రియవా
క్కీర్తికాంత జగత్త్రియైక సేవితనుతవి
ద్యాకాంత దివ్యకావ్యన
దేకాంతనితాంతకాంతి నీవుత మాకున్.

29. కవిజనాశ్రయము 320.

ఇందు 28 పత్రములు గలవు. వ్రాఁత చక్కనిది. తప్పు లంతగ లేవు. మూఁడాశ్వాసములు గలవు. సంపూర్ణము. ఉన్నంతవఱకు గ్రంథ

పాఠము లేదు. పత్రము లటనటఁ గ్రిమిదష్టములు. "సముద్రాల నాయనక సామయ్యకుమారుఁడు కృష్ణుఁడు వ్రాసినది" అని తుదిని గలదు.

19 వ పత్రము వెనుక క్రిందివి వ్రాఁతగలదు.

"ఉత్తమగండచ్ఛందం, హనుమచ్ఛందం, అనన్తచ్ఛందం, కవి రాక్షసచ్ఛందం, జయదేవచ్ఛందం, గోకర్ణచ్ఛందం, నీలకంఠచ్ఛందం, ఆదిభీమనచ్ఛందం, అనగా ౮ విధముల ఛందములు. ఈ ౮ ఛందములు గావే లక్షణగ్రంథము లనగాను."

అన్నయభట్టు లక్షణసారం పిన్నకోట పెద్దిరాజు అలంకార శాస్త్రం, రఘునాథయ్య లక్షణదీపిక. భైరవన్న కవిగజాంకుశం, అప్పన్న ఆంధ్రప్రయోగరత్నాకరం, ఎఱ్ఱాప్రగడ కవిసర్పగారుడం తాతంభట్ల కావ్యచింతామణి, మల్లన్న వాదాంగచూడామణి, ఇవి మొదలైన లక్షణకావ్యములు."

గ్రంథారంభము:—

క. శ్రీపతివంద్య విశాలా
శ్రీపతిని భజించి యిష్టసిద్ధులు వసుధన్
బ్రాపింపఁగ గణనాథుని
శ్రీపాదములెరఁగ మాకుఁ జెందినవేడ్కన్,

గ్రంథాంతము.

ఇది వాగీంద్రచూడామణి చరణసరసీరుహ మధుకరాయమాణ కవిజనాశ్రయ శ్రావకాభరణ విరచితంబైన మహాప్రబంధంబునందు భీమకఛందము సర్వంబును తృతీయాశ్వాసము.

30. కవిజనాశ్రయము. 257

ఇందు 30 పత్రములు గలవు. పత్రములన్నియు శిథిలములు. వ్రాఁత సరిగాలేదు. తప్పులు మెండు. తొలుత 10 పత్రములు, నరస భూపాలీయములోని నాయకప్రకరణమునందలి పద్యములును, ఆవెనుక నిరువదిపత్రములు కవిజనాశ్రయమును గలవు. వ్రాయసగాని పేరులేదు.

31. కవిజనాశ్రయము 31.

ఇందు 188 పత్రములు గలవు. వ్రాఁత బాగుగనేయున్నది. పత్రములు శిథిలములు. తొలుత 181 పత్రములు గణపవరపు వేంకట కవి విరచితమయిన లక్షణశిరోమణియును* ఆవెనుక 7 పత్రములు కవి జనాశ్రయమును గలవు. ఈభాగమున కవిజనాశ్రయమునందు సంజ్ఞాధి కార మొకకొంతగలదు.

32. భీమనఛందస్సు 81.

ఇందు 17 పత్రములు గలవు. వ్రాఁత చక్కనిది. తప్పు లంతగ లేవు. గ్రంథపాతము లేదు.

గ్రంథారంభము.

క. శ్రీవల్లభు యతిగణసం
సేవితపాదారవిందుఁ జింతితఫలదున్
భావజగురు నలఘుచ్ఛం
దోవినుతు మురారి భక్తితో వినుతింతున్.

మత్రుప్తత్యయాధికారనిర్ణయముతో సీప్రతి ముగిసినది.

33. భీమనఛందస్సు 1780.

ఇందు 54 పత్రములు గలవు. వ్రాఁత సరియయినదికాదు. తప్పు లంతగ లేవు. ఉన్నంతదనుక గ్రంథపాతము లేదు.

"శ్రీకాంతాదిప్రియవాక్" ఇత్యాదిగా "సుందరవృత"యను వృత్త లక్షణమువఱకుఁగల కవిజనాశ్రయభాగ మిందుఁగలదు. వ్రాయసగాని పేరు గానరాదు.

34. భీమనఛందము 391.

ఇందు 130 పత్రములు గలవు. వ్రాఁత బాగుగనే యున్నది. 60 పత్రముల తరువాతి పత్రములు నడుమఁ గ్రిమిదష్టములైనవి. ఇందు 8

* మా. సంపుటము 28 సం. 5-6 పరిషత్పుస్తక భాండాగారము పుట 6-9.

గ్రంథములు కూడియున్నవి* ఏనిలో 22 పత్రములు కవిజనాశ్రయము. దోషాధికారము తుదివఱకుఁగల భాగమిందు గలదు. అసంపూర్ణము.

ప్రారంభము :—

" శ్రీకాంతాతిప్రియవాక్ " ఇత్యాది కందపద్యము.

తుదిభాగము :—

క. అన నిట్టివి దశదోషము
లనఁజనుఁ గృతి నివియ వెండి యతిశయకరమై
చనుఁ గొన్నియెడల ధీరుల
మన మలరఁగఁ జెప్పిరేని మల్లయరేచా.

క. జయదేవాదిచ్ఛందో
నయమున సంక్షేపరూపుసం జేయుచు......

... ...

అనంతుని ఛందము.

ఈప్రతిలోనే 8 పత్రములు అనంతుని ఛందము ప్రథమాశ్వాస భాగము మాత్రము గలదు. ఈపత్రములు నడుమ శిథిలములు.

గ్రంథారంభము :—

శా. శ్రీరామా కుచమండలీమిళిత కాశ్మీరార్ద్రవక్షంబుతో
పారావారతరంగసంగతలసత్పర్యంకభాగంబుపై
కారుణ్యామృతపూరపూరితకటాక్షశ్రీలఁ బెంపొందు గం
భీరస్వాంతుఁ డనంతుఁడాశ్రిత జనాభీష్టప్రదుం డెల్లెడన్.

గ్రంథాంతము :—

" ఇది లక్ష్మీవల్లభవరప్రసాదలబ్ధవాగ్వైభవ తిక్కనామాత్య సంభవ, సకలకవిజనవిధేయ అనన్తనామధేయ ప్రణీతంబైన ఛందో దర్పణంబునందు గద్యపద్యాది కావ్యలక్షణంబును, గురులఘునిర్ణయ

---

* చూ. పరిషత్పుస్తక భాండాగారము మూఁడవ భాగము. సంస్కృతము అ సంచిక. ౨-3. పుట 20-22

బును గణనిరూపణంబును, ఉపరిగణసంజ్ఞయుఁ బ్రాసయతుల విశేషం బులన్నవి ప్రథమాశ్వాసము "

35. లక్షణసార సంగ్రహము. 4141

చిత్రకవి పెద్దనార్యునిచే రచింపఁబడినది. 25 పత్రములు కలది. వ్రాఁతమంచిది. అక్కరములు మిక్కిలి సూక్ష్మములు. తప్పులు లేకపో లేదు. 25 వ పత్రము ప్రారంభమున కొలఁదిభాగము తునిఁగిపోయినది. మూఁడాశ్వాసములు సంపూర్ణముగనున్నవి. "దుర్మిఖ సంవత్సర పుష్య శు ౾ ల్లు శ్రీమత్తాదికీ నృసింహస్వామి సత్కృపను చిత్రకవి బుచ్చయాచార్యుల తమ్ముఁడు రామాచార్యులు వ్రాసిన లక్షణసార సంగ్రహము నకు శుభమస్తు" అని తుదిపత్రమునఁ గలదు.

"అయిూఁదఁగొందఱు కవిగ్రామణు లిరువదియు నేడు గావించి రొగిన్" అని యప్పకవి తృతీయాశ్వాసాదినిఁ జేర్కొనిన కవిగ్రామణి యితఁడే.

గ్రంథారంభము :—

శా. శ్రీరామాధిప పాదపద్మయుగసంసేవామనీషాలి భూ
షారేఖోజ్జ్వలదివ్యమూర్తి వటుకాచారుండు శౌర్యక్రియా
మారారాతి కుమారవర్యుఁడు హనూమంతుండు మాకిచ్చు గం
భీర శ్రీకరకావ్యగుంభనవచోఽభీష్టార్థముల్ సత్కృపన్.

అని యిష్టదేవతాస్తుతిభాషణంబును, సుకవీశ్వర భూషణంబునుం జేసి లక్షణసారసంగ్రహంబు నుపక్రమించువాఁడనై ......

సీ. శ్రీ హనుమద్వర స్థిరసత్కవిత్వ ద
క్షుండ భారద్వాజ గోత్రజుండ
శుభకర శుక్లయజుశ్శాఖికా ప్రభా
సురుఁడ కాత్యాయన సూత్రయుతుఁడ
మహిని పార్శ్వంచాల మంచిరాజేంద్రుని
కాచకీమణి చన్నఘనుని పౌత్రుఁ

డను సర్వధీరు నందనుఁడ కాశ్యపగోత్ర
కలితుఁడై తగు నల్లగట్లయెల
యార్య దౌహిత్రుఁడను లక్కమాంబి కాత్మ
గర్భ జలధిచంద్రుఁడ చిత్రకావ్యధనుఁడ
ధారణీశ మాన్యుండ కందాళ యన్న
గారి శిష్యుఁడ పెద్దన కవివరుండ.

... ...

... ...

క. అతులిత గుణవంతున కా
నతజన తరుతతి వసంతునకు మాణవక
వ్రతజితకంతునకు ధరా
నుత వెలలూరి పురీహనూమంతునకున్.

అని యారీతిగ నీలక్షణగ్రంథము వెలలూరి హనుమంతునకుఁ గృతియొసఁగఁబడినది. లక్ష్యలక్షణములన్నియు స్వయముగ రచింపఁబడినవే.

గ్రంథాంతభాగము :—

పంచచామరము :—

గృణీ తృణీ కృతారి పీరఘోరపూరగారలం
కిణీ ఘృణీన వంశరాతి కీర్తిమాలికా
మణీ ఘృణీయ కంపనా సుమాతరిస్ఫురద్భుజా
ఫణీ గుణీంద్ర ముఖ్యదేవపంక్తి దత్తసద్వరా.

ఇతి శ్రీ హనుమద్వరప్రసాదలబ్ధసారస్వతపాత్ర, భారద్వాజ గోత్ర పవిత్ర, సర్వయామాత్యపుత్ర, చిత్రకవి పెద్దనార్య ప్రణీతంబైన లక్షణసారసంగ్రహంబున రేఫరకారభేదంబులును, దశరూప నాటకసంజ్ఞలును, వట్ప్రత్యయ విశేషమార్గంబులును గల సర్వంబును తృతీయాశ్వాసము.

36. సులక్షణసారము. 2407

ఇందు 34 పత్రములుగలవు. వ్రాతతిన్ననిది. పత్రము లటనటఁ ద్రుటితములైనవి. వ్రాయసగాని పేరు గానరాదు. తప్పులంతగాలేవు. తొలుత 23 పత్రములు సులక్షణసారమును, ఆవెనుక 11 పత్రములు ఆతుకూరి మల్లన, అప్పకవీయమునుండి యేర్చి కూర్చిన శేఫశకటరేఫ నిర్ణయమును గలవు. కాఁగా నిందు సులక్షణసారము తుదివఱకుఁగలదు.

గ్రంథారంభము :—

శా. శ్రీరామా కుచమండలీ మిళిత కాశ్మీరార్ద్ర వక్షంబుతోఁ
బారావారతరంగ సంగతలసత్పర్యంక నాగంబుపైఁ
గారుణ్యామృత పూరపూరిత కటాక్షశ్రీలఁ బెంపొందు గం
భీరస్వాంతు డనంతుఁ డాశ్రితజనాభీష్టప్రదుండెల్లెడన్.

గ్రంథాంతభాగము :—

క. అందంబుగ దశవిధముల
ఛందంబుల లక్షణములు సకలకృతులలోఁ
జెందిన ప్రయోగ వితతులఁ
బొందికగాఁ గూర్చినాఁడ బుధులౌననఁగన్.

శేఫ అకారనిర్ణయమునఁ దొలుత సీసమాలికలును, పిమ్మట పదములపట్టికయును గలవు.

37. సులక్షణసారము. 1456

ఇందు 41 పత్రములు గలవు. వ్రాఁతతీరు కన్నడమోడీనున్నది తప్పులంతగ లేవు. ఉన్నంతవఱకు గ్రంథపాఠముచు శేను. తొలిపత్ర మొక కొంత త్రుటితము యినది. వ్రాయసగాని పేరు కానరాదు.

ఇందు 27 పత్రములు సులక్షణసారము (అసంపూర్ణము) ను, ఆవెనుక 4 పత్రములు చిల్లరగద్యములును, తుదిని 10 పత్రములు గీతగోవిందములోని కొంతభాగమునుగలవు. సులక్షణసారములోని కృత్యాదిపద్యములు పై ప్రతిని బోలియున్నవి.

38. సులక్షణసారము. 1980

ఇందు 40 పత్రములు గలవు. క్రమముగ 16 పత్రములు సులక్షణసారము (అసంపూర్ణము) ను, 11 పత్రములు ఆంధ్రనామశేషమును, ఆవెనుక 13 పత్రములు వివిధపద్యములును గలవు. వ్రాతసరియయినదిగాదు. తప్పులుమెండు. పత్రములు క్రిమిదష్టములు శిథిలములును. వ్రాయసగాని పేరు, కవిపేరుగాని కానరావు. వృత్తలక్షణ లక్ష్య నిరూపణముతో నిందలివ్రాత ముగిసినది.

39. సులక్షణసారము. 1434

ఇందు 30 పత్రములుగలవు. వ్రాతచక్కనిది. తప్పులంతగ లేవు పత్రములు శిథిలములుగాక మంచిస్థితిలోనున్నవి. ఉన్నంతవఱకు గ్రంథ పాతము లేదు.

గ్రంథారంభము :—

శ్రీ పద్మశైలనాథుని
పాపధ్వాంతార్కు భక్తపాలను హరి ల
క్ష్మీపతిని భోగిశయనుని
శ్రీ పదపద్మములా మదిని సేవింతు నిలన్.

పిమ్మట "శ్రీవల్లభయతిగణ సంసేవిత" ఇత్యాదిగా మొదలిడి వృత్తలక్షణ నిరూపణము తుదివఱకుఁ వ్రాయఁబడినది. అక్షరగణరాశ్యాది వివేచనము నడుమఁ గలదు.

40 సులక్షణసారము. 1432

ఇది 200 పత్రములుగలది. వ్రాత మంచిది. తప్పులును గలవు. గ్రంథపాతములు లేవు. క్రమముగ 6 పత్రములు సులక్షణసారము, 18 పత్రములు ఆంధ్రనామసంగ్రహము, 164 పత్రములు భాగవతము (తెలుఁగు) తృతీయస్కంధమును, 12 పత్రములు "సాంబశివా మహాప్రభో" అను మకుటముతోఁగూడిన శతకమును నిందుఁగలవు. వీనిలో

6

సులక్షణసారము "విద్యలలోపల నుత్తమవిద్య కవిత్వంబు" ఇత్యాదిగా నారంభింపఁబడి.

నజభజజ జరాచంపక
మసజ సతతగమనార్థు (?) మత్తేభకుఁడా
సభరతనమయతలీలా
భరసభ భరనగములందు గణములుచెల్లున్. ?;

అనుపద్యమువఱకును గలదు. ఆంధ్రనామసంగ్రహము, భాగవత భాగమును సంపూర్ణములు. మిగిలినవి యసంపూర్ణములు.

ఉ. శ్రీజలధాత హేమవతి చిత్తసుధారసపాన......
గ్రాజగబంధనస్మర హరాననహాస ధరాధరార్చితా
రాజకిరీట పంచముఖరంజిత శుభ్రశరీరబంధురా
భోజభవాసుతాంఘ్రి పతిభూషణ చంద్రహుతాశనార్కఘో
రాజిత కాళహస్తి మణిగోపుర సాంబశివా మహాప్రభో.

ఇట్టి మకుటభూషితములయిన 70 పద్యము లీశతకమునఁగలవు. పద్యములన్నియు నయిదయిదు పాదములు గలవిగఁ గన్పట్టుచున్నవి.

41 సులక్షణసారము. 3439

ఇది లింగమకుంట తిమ్మకవి విరచితము. అసంపూర్ణము. ఇందు 27 పత్రములుగలవు. వ్రాఁత మిక్కిలి క్రిక్కిరిసియున్నది. తప్పులంతగ లేవు. తొలుత పదిపత్రముల చివరిభాగములు విరిగిపోయినవి. మిగిలిన పత్రములును నటనటఁ గ్రిమిదష్టములు. ప్రతిమాత్ర మంతగా శిథిలము గాదు.

గ్రంథారంభము:—

క. శ్రీవనితాసమ భూతన
యావక్షోజార్ద్రి కుంకుమాంకిత వక్షున్.
పావనతరచారిత్రున్
సేవించెద చదలువాడ శ్రీరఘురామున్.

సీ. ....ట్టరు
శిష్యుండ కవితావిశేషతులిత
సర్వార్య పౌత్రుండ సద్గుణ గణలక్ష్మ
కాయతిమ్మాంబకును సుతుండ(?)
పేరున మాంచ పెదరామ కవివరు
..................వ్యా
మత్స్యపురాణ వామనపురాణాది స
త్కవితలకెల్ల విలేఖకుఁడ వృద్ధ
కుంటి కోటిరలింగము కుంటనామ
పట్టణస్థితుఁడనఁగ సౌభాగ్య
.........నమరు వాఁడ.

ఇందలి లక్షణములు స్వయముగ రచించినవి కొన్నియు, శ్రీధరచ్ఛందము, గోకర్ణచ్ఛందము, అథర్వణచ్ఛందము, వాదాంగచూడామణి, కవిసర్పగారుడము, కవిగజాంకుశము, మున్నగు ప్రాచీనలక్షణ గ్రంథములనుండి కైకొనినవి కొన్నియును.

గ్రంథాంతభాగము:—

క. సీసమునకు గీతమునకు
ప్రాసవిరామంబు చెప్పఁ బరఁగును గృతులన్......

42. సులక్షణసారము. 2977

ఇదియు లింగమకుంట తిమ్మన విరచితమైన సులక్షణసారమే. కృత్యాదిపద్యములు రెండుమాత్రమిందుఁ గానరావు. మిగిలిన భాగము చాలవఱకు 3439 సంఖ్యగల పై ప్రతిని బోలియేయున్నది. ఇందు 39 పత్రములు గలవు వ్రాఁత చక్కనిది. తప్పులంతగ లేవు. గ్రంథపాతము లేదు.

ప్రారంభము:—

క. శ్రీకాంతాదిప్రియ వా
క్శ్రీకాంత జగత్త్రిమైక సేవిత నుత వి
ద్యాకాంత దివ్యకావ్య స
దేకాంత నితాంతకాంతు లీవుత మాకున్.

క. లక్షణ శాస్త్రములెల్లను
రక్షించుట కొంతకొంత యెఱిఁగినవాఁడన్ (?)
లాక్షణికానుగ్రహతను
లక్షణసారం బొనర్తు లక్ష్యము లమరన్.

గ్రంథాంతభాగము:—

దేశీయపక్షికి లక్ష్యము-నై పక్షము
సీ. విరహిణీ జనమహాదురిత పంకకళంక
కలుషితాత్మకుఁడైన ఖలుఁడెవీఁడె.

... ...

... ...

చదరు లుమి సెడికొఱివి దెయ్యంబువీఁడె.

సులక్షణసారంబునందు మహాప్రబంధంబునందు సర్వంబును తృతీయాశ్వాసము. "శ్రీమాన్ కొర్కొండభట్టరు వెంకటకొండయ్య వ్రాసుకొన్న సులక్షణసారము. ప్రభవనామసం॥ భాద్రపద శు 3 ఆదివారంరోజున వ్రాసుకొన్నపుస్తకం" అని తుదిపత్రమునఁగలదు.

43 ఆనందరంగరాట్ఛందము. 22

ఇందు 158 పత్రములుగలవు. వ్రాఁత తీరు బాగుగ నేయున్నది. తప్పులంతగ లేవు. పత్రములకొనలు కొంచెము విఱిగినవి. ఉన్నంతదనుక గ్రంథపాతములు లేవు. తొలుత 143 పత్రములు రంగరాట్ఛందమును, ఆవెనుక 15 పత్రములు భారతము ఆదిపర్వము ప్రథమాశ్వాసమును గలవు. వ్రాయసగాని పేరు గానరాదు.

కాఁగా నిందు రంగరాట్ఛందము నాలుగాశ్వాసములు సంపూర్ణముగనున్నవి. పీఠిక పద్యములు లేవు.

గ్రంథారంభము:—

క. శ్రీరామారమణ పదాం
భోరుహ పూజావిశేష బుధసత్కానిమం
దారా విపక్షశైలశ
తారా యానందరంగధరణీరమణా.

గ్రంథాంతగద్యము:—

ఇతి శ్రీమదుమామాహేశ్వర కరుణాకటాక్షలబ్ధ సాహితీవిభవ ధర్మవెచ్చకులజలధికుముదమిత్ర, వేంకటకృష్ణార్యపుత్ర, విద్వజ్జనమిత్ర, కుకవిజనతాలవిత్ర, ఆర్వేల కమ్మనియోగి కులీన లక్షణకవి కస్తూరి రంగయ ప్రణీతంబైన ఆనంద రంగచ్ఛందంబను లక్షణచూడామణియందు సర్వంబును చతుర్థాశ్వాసము.

43 రంగరాట్ఛందము. 22

ఇందు 150 పత్రములుగలవు. వ్రాఁత చక్కనిది. తప్పులంతగ లేవు. గ్రంథపాతము లేదు. నాలుగాశ్వాసములు పూర్ణముగ నున్నవి. పీఠిక పద్యములు లేవు. "కాళయుక్తిసం॥ పుష్యబ॥ అష్టమిగురువారం వర్కు- అనిరెపు అప్పలాజుకుమారుడు అచ్చిరాజు ఈ ఆనందరంగఛందంబు వ్రాసుకొనెను." అని తుదిని వ్రాయఁబడినది.

44 రంగరాట్ఛందము. 553

ఇందు 51 పత్రములుకలవు. వ్రాఁత బాగుగ నేయున్నది. తప్పులు లేకపోలేదు. తొలి మూఁడుపత్రములు సగము విఱిగిపోయినవి. ద్వితీయాశ్వాసమునందలి 138 వ పద్యము మొదలుగ తృతీయాశ్వాసము తుదివఱకు నిందు వ్రాయఁబడినది. వ్రాయసగాని పేరు లేదు.

45 రంగరాట్ఛందము. 165

ఇందు 66 పత్రములు గలవు. వ్రాఁత చక్కఁగా నున్నది. తప్పు లంతగఁ గానరావు. తొలిపత్రము లేదు. మిగిలిన పత్రము లటనటఁ గ్రిమి దష్టములు. ప్రథమాశ్వాసమునందలి 13 వ పద్యము మొదలుగ చతుర్థాశ్వాసమున షట్ప్రత్యయాధికారాంతము వఱకుఁ గల భాగమిందుఁ గానవచ్చెడిని. వ్రాయసగాని పేరుగానరాదు.

46 రంగరాట్ఛందము. 349

ఇందు 35 పత్రములుగలవు. వ్రాఁతతీరు బాగుగలేదు. పత్రములు క్రిమిదష్టములు. తప్పులు మెండు. ప్రథమాశ్వాసాది నారంభించి ద్వితీయాశ్వాసము తుదివఱకు నిందుఁగలదు. ఆరంభమున—

క. శ్రీ వనితా తాండవలసి
తావాసవిలాస మందహాసవదనరా
జీవ తిరువెంకటేంద్రుని
శ్రీ విజయానందరంగనృపసారంగా

అను నీపద్యముగలదు. తుదిని "ఈపుస్తకం ఆత్మూరి శంకన్నాయుడి ఆనందరంగచ్ఛందము. విరోధికృత్ నామసంవత్సర వైశాఖ బహుళ షష్ఠీబుధవారం శ్రవణనక్షత్రంనాడు యిరువై ఘడియలకువ్రాసి ఆయెను" అనికలదు.

47. రంగరాట్ఛందము. 882

ఇందు 77 పత్రములు గలవు. వ్రాఁతతీరు బాగుగనే యున్నది. తప్పు లంతగలేవు. నాలుగాశ్వాసములు సమగ్రముగా నున్నవి. కాని ఆశ్వాసము లంకములని పేర్కొనఁబడినవి. "వక్కలంక పరదేశం తెలుగు ఛందస్సు పుస్తకం" అని ముఖపత్రమునఁ గలదు.

48. రంగరాట్ఛందము. 3854

ఇందు 44 పత్రములు గలవు. వ్రాఁత యొకతీరుగ నున్నది. తప్పులు మెండు. వ్రాయసగానిపేరు గానరాదు. ఈప్రతిలోని విషయ

ముపై ప్రతులందువలెఁ గ్రమబద్ధము గాకున్నను యతిప్రకరణము మాత్రమురంగరాట్ఛందములోనిదే. ఆభాగమే విపులముగ నున్నది. తొలుత కవిజనాశ్రయమునందలి లక్షణము లొక కొన్ని గలవు.

ప్రారంభము.

క. శ్రీకాంతాతిప్రియవా
శ్రీకాంత జగత్త్రిమైక సేవితనుత వి
ద్యాకాంత దివ్యకాంత స
దేకాంత నింతాత కాంతి యీప్రత మాకున్.

గ్రంథము తుదిభాగము.

క. కొందఱికిఁ దెనుఁగు గుణమగుఁ
గొందఱికిన్ సంస్కృతంబు గుణమగు రెండున్
గొందఱికి గుణము లగు నే
నందఱ మెప్పింతుఁ గవిజనాశ్రయ కరుణన్.

తుదిని మూఁడు పత్రములలో చిల్లరపద్యములు గలవు.

49. అప్పకవీయము.

ఇందు 90 పత్రములు గలవు. వ్రాఁత చక్కనిది. తప్పులంతగ లేవు. ప్రతి మిక్కిలి శిథిలమైనది. పత్రము లంతటను గ్రిమిదష్టము లైనవి నాలుగాశ్వాసములు పూర్ణముగ నున్నవి. తుదిపత్రములలో ప్రస్తార పటములు గలవు. వ్రాయసగానిపేరు గానరాదు.

గ్రంథారంభము.

శా. శ్రీయున్నూభామియు నాఁగఁ బ్రాచినిఁ బ్రతీచిన్ రుక్మిణీదేవి స
త్యాయోషామణియు న్మహోత్సుకతసేయ న్మంగల న్మోడ్పుకే
ల్దోయిం దార్క్ష్యమరుత్సుతు ల్గొలువ శ్రీమం డేలు నప్పోలుమో
మై యాకామెపలి న్వసించు హరి నిత్యంబున్ మముఁ బ్రోవుతన్.

ఈప్రతిని,అర్ధబిందువులుండఁదగిన తావులన న్నిటను వేదమందువలె ననునాసికోచ్చారణ సూచకమగు 'గ్' అనునక్కరము వ్రాయఁబడినది.

50. అప్పకవీయము. 2866

ఇందు 11 పత్రములు గలవు. వ్రాత బాగుగలేదు. పత్రములు క్రిమిదష్టములు. ప్రథమాశ్వాసమునందలి 55 వ పద్యము మొదలుగ నాయాశ్వాసాంతభాగ మిందు వ్రాయఁబడినది. వ్రాయసగాని పేరు లేదు.

51. అప్పకవీయము. 523

ఇందు 80 పత్రములు గలవు. వ్రాఁత చక్కనిది. తప్పులు లేక పోలేదు. తొలుత 32 పత్రములు అప్పకవీయములోని ప్రథమాశ్వాసము సంపూర్ణముగనున్నది ఆవెనుక 24 పత్రములు సంధితత్సమ పరిచ్ఛేదములకు సంబంధించిన లక్షణములతోను లక్ష్యములతోడను గూడిన భాగము. ఈభాగము నేటికి ముద్రితమయిన అప్పకవీయప్రతులలో గానరానట్టిది. రచనాపద్ధతి యంతయు నప్పకవీయమునందలి తృతీయాశ్వాసభాగమును బోలియున్నది. అప్పకవి రచియించిన మిగిలిన గ్రంథభాగము కావచ్చునేమో? సమగ్రము మాత్రము గాదు.

మచ్చునకొకభాగము:—

క. చను ణత్వవిధాయక సూ
త్రనిమిత్తాగత ణకారరాజి నకారం
బునకుం బ్రాసముగా నిడఁ
బ్రణతి మొదలైన పదముల కనఁగన్.

గీ. ఋత్వరషలమీఁది నత్వంబు ణత్వమా
భిన్నపదముగాక యున్న నదియు
నట్టి బాఁప్వరమ్ము లడరిన నగునది
ప్రణతశరణ దనుజహరణ యనఁగ.

పిమ్మట 22 పత్రములు ద్వితీయాశ్వాసమునందలి విషయము, రేఫఱకార సీసమాలికతో నారంభింపఁ బడినది. కాఁగా నీప్రతి యసమగ్రము.

వ. అనంతరంబ, బ్రహ్మర్షి వరుండగు గౌతమమునీంద్రుండుఁ దనకు రామ
భద్రుండు సేయు పూజలం గైకొని, దీవన లొసంగి, తపఃపవిత్రచరిత్ర
కళత్రసమేతుండై తపోవనంబున కరిగినఁ, గౌశికుండును రామ
లక్ష్మణసహితుండై మిథిలానగరంబుఁ జొచ్చి, నానాదేశాధీశ్వరాధి
ష్ఠితంబును, హోమధూమావృతంబును, సమిత్కుశాదిసవనోపకరణ
యుక్తంబును మహామునివిరాజితంబును, నిగమవచోనినదబంధురం
బును, దధిఘృత క్షీరపూరితసువర్ణకలశాభిరామంబును, కాంచన
యూపశోభితంబును, నగు జనకాధ్వరప్రదేశంబు ప్రవేశించె నప్పుడు.

గీ. జనక నృపుఁడు శతానంద సహితుఁ డగుచు
నర్ఘ్యపాద్యంబు లామోద మతిశయిల్లఁ
గొనుచు గాధేయుఁ జూడఁగాఁ గోరి, యెదుట
వచ్చె తనుఁ జూచువారలు మెచ్చుచుండ. ౬౬౦

వ. అట్లువచ్చి, విశ్వామిత్రునిం బూజించి, నమస్కారపూర్వకంబుగాఁ
గుశలం బడిగి వినుతించుచున్నయెడఁ గౌశికుండును జనకమహీపా
లున కాశీర్వచనంబు లొసంగి, మృదుమధురవచనంబుల నిట్లనియె.

క. అలఘుగుణ ! నీకు నీ వా
రలకును సేమంబె ? యధ్వరము శుభదంబై
విలసిల్లునె ? జనతతి ని
చ్చలు మెచ్చఁగ ధర్మసరణిఁ జరియింతె ? నృపా ! ౬౬౧

చ. అని జనకుండు వల్కె వినయంబునఁ దాపసవర్యపంకజా
సననిభ ! భానుతేజ ! సురసంచయసన్నుత ? నిన్నుఁగంటి; నా
మనము సెలంగె ! నో భువనమాన్య ! భవత్కృప నెల్ల భద్రముల్
దనరుచునుండె నేఁడు కడు ధన్యుఁడనైతి నృపాలకోటిలోన్. ౬౬౩

క. నా సవనముఁ గనుఁగొనఁగా
నోసంయమివర్య ! మునిజనోపేతుఁడవై
వాసిగ నీ వరుదెంచుట
భాసురమతి ననయ ! నాదు భాగ్యము గాదే. ౬౬౪

క. పదిరెండు దినము లిట సం
మద మలరఁగ నుండుఁ డిటకు మఘభాగము లిం
పొదవఁగఁ గైకొనవచ్చిన
త్రిదశులఁ గనుఁగొనుఁడు; మునివరేణ్యులు నీవున్. ౬౬౫

వ. అని బహుప్రకారంబుల వినుతించి, రామలక్ష్మణులం జూచి, విశ్వామిత్రున కిట్లనియె. ౬౬౬

క. ఈరాజకుమారులు సుకు
మారులు కందర్పభాసమానాకారుల్
నారాచనిమంగధను
ర్ధారులు పదచారు లమలతామరసాక్షుల్. ౬౬౭

క. వారణ గమను లుదారులు
నారాయణసములు మేరునగవరధీరుల్
శూరులు వీ రెవ్వారలు ?
భూరి కృప న్దెలియఁ జెప్పు బుధజనవినుతా ! ౬౬౮

క. అన విని, రాముఁడు లక్ష్మణుఁ
డనఁదగు వీ రన్నదమ్ము లర్కకులేంద్రుల్
దనుజానేకవిభేదను
లనఘాత్ములు దాశరథు లహఃపతితేజుల్. ౬౬౯

వ. అని పలికి, విశ్వామిత్రుండు మఱియు నిట్లనియె. ౬౭౦

సీ. నావెంట వచ్చి యీ నరనాథనందనుల్
సిద్ధాశ్రమమునఁ బ్రసిద్ధసత్త్వ
తాటకఁ బరిమార్చి దానవాఢ్య సుబాహు
రణరంగమునఁ గూల్చి రభసమొదవ
నాయజ్ఞసంరక్షణము సేసి వెస నహ
ల్యాశాప మెలమిఁ దొలంగఁ జేసి
బాగు మీఱఁగ నహల్యాగౌతములఁ గూర్చి
యిపుడు నీయింట నెల్లపుడుఁ బూజి

తే. తంబగుచునున్న శంభుచాపంబుఁ జూడ
వచ్చినారము; వీర లవార్యబలులు
దలఁప వీరల కెట నసాధ్యంబులేదు
జగము బ్రోవంగఁ బుట్టి రీచతురు లనఘ ! ౬౨౧

వ. అనిన విని గౌతమనందనుండగు శతానందుం డానందసాంద్రుండై
కౌశికమునీంద్రున కిట్లనియె. ౬౨౨

క. పాతకహారుఁడగు రామ
క్ష్మాతలవిభుఁ దెచ్చి, నాదుజననిన్ శాపా
పేత స్జేయుచుఁ గ్రమ్మఱ
గౌతముతోఁ గూర్చి తీవు గాధేయమునీ ! ౬౨౩

క. నీ కరుణవలన మునివర !
మాకుల మున్నతి వహించె మాన్యతవలనన్
నీకు సరివచ్చువా రీ
లోకమునం గలరె ? విబుధలోకస్తుత్యా ! ౬౨౪

వ. అని ప్రశంసించి రామచంద్రుం జూచి యిట్లనియె ౬౨౫

క. వనజాక్ష ! నాదు జననీ
జనకులకును గలిగె మరల సంగతి, నీద
ర్శనమున మాకుల మున్నతిఁ
గనె మీకు శుభంబు లెల్లఁగావుత మింకన్. ౬౨౬

వ. అని యాశీర్వదించి, విశ్వామిత్రచరిత్రంబు వినిపింతు ననుమని యిట్ల
నియె. ౬౨౭

క. కుశ భవ భవునకుఁ బుట్టెను
కుశుఁ డాకుశునకు జనించెఁ గుశనాభుండా
కుశనాభుఁడు గాధిఁ గనెన్
విశదాత్ముం డతఁడు గనియె విశ్వామిత్రున్ ౬౨౮

వ. అంత. ౬౨౯

క. చతురంగబలయుతుండై
